సాక్షి
చిత్తూరు
బుధవారం । 13 । మార్చి । 2024



టీటీడీకి వాహనం కానుక

పలమనేరు శ్రీవారి సేవకులు స్థానిక గోశాల నుంచి తిరుమలకు పాలను తరలించేందుకు బొలేరో వాహనాన్ని అందించారు. - 8లో



మహిళా సాధికారతే లక్ష్యం

మహిళా సాధికారతే లక్ష్యంగా సీఎం జగనన్న ప్రభుత్వం పనిచేస్తోందని డిప్యూటీ సీఎం నారాయణస్వామి అన్నారు. - 8లో

రంజాన్ వేళలు

	ఇఫ్తార్ బుధవారం(సా)	సహర్ గురువారం (ఉ)
చిత్తూరు	6.28	5.02
పుంగనూరు	6.30	5.05

న్యూస్‌రీల్

రాజనాలబండలో కొత్త ముఖద్వార తలుపులు


ముఖద్వారానికి అమర్చిన తలుపులు

చౌడేపల్లె: సత్యప్రమాణాలకు నిలయమైన శ్రీప్రసన్నాంజనేయస్వామి ఆలయం ముందు భాగంలో ఏర్పాటు చేసిన గాలిగోపురం ముఖద్వారానికి కొత్త తలుపులు ఏర్పాటు చేశారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి చొరవతో లక్ష్మీ నరసింహస్వామి ఆలయం, రాజనాల బండ ప్రసన్నాంజనేయస్వామి ఆలయాలు ఇటీవల టీటీడీ అనుబంధంలోకి వచ్చిన విషయం తెలిసిందే. అప్పటినుంచి శరవేగంగా అభివృద్ధి పనులు చేస్తున్నారు. ఈనెల 20వ తేదీ నుంచి ఆలయ పునర్నిర్మాణం చేపట్టనున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు.

ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేయండి

చిత్తూరు రూరల్: వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీని పూర్తి చేయాలని డీఎంఅండ్‌హెచ్‌ఓ ప్రభావతిదేవి ఆదేశించారు. చిత్తూరు నగరంలోని తన కార్యాలయంలో మంగళవారం ఆమె జిల్లాలోని వైద్యాధికారులతో జూమ్ కాన్ఫెరెన్స్ నిర్వహించారు. కొత్తగా మంజూరైన ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పీహెచ్‌సీలలోనే గర్భిణులు ప్రసవించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు జానకీరావ్, శ్రీవాణి, జయసింహ తదితరులు పాల్గొన్నారు.

నేడు పీఎం సూరజ్ పోర్టల్

చిత్తూరు కలెక్టరేట్ : పీఎం సూరజ్ పోర్టల్ కార్యక్రమం బుధవారం నిర్వహించనున్నట్లు కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రధాని మోదీ వర్చువల్‌లో కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఎన్‌బీసీఎఫ్‌డీసీ, ఎన్ఎస్ఈడీసీ పలు పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. క్షేత్రస్థాయిలో ఆ పథకాల అమలుతో కలిగిన లబ్ధి, మెరుగుగా అమలు చేసేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో బుధవారం సాయంత్రం 4 గంటలకు కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. జిల్లాలో వివిధ కార్పొరేషన్‌ల పరిధిలో లబ్ధి పొందిన వారు, వివిధ కార్పొరేషన్‌ల ప్రజాప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొనాలన్నారు.

ఆలోచింపజేసిన వైజ్ఞానిక ప్రదర్శనలు


మందులు పిచికారీ చేసే డ్రోన్ ప్రయోగాన్ని పరిశీలిస్తున్న డీఈవో దేవరాజులు

గంగవరం: గంగవరం మండలంలోని మదర్‌థెరిసా ఇంజినీరింగ్ కళాశాలలో రాష్ట్ర స్థాయి ఇన్‌స్పైర్ మనక్ వైజ్ఞానిక ప్రదర్శనలో రెండో రోజు మంగళవారం విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలు ఆలోచింపజేశాయి. ప్రదర్శనకు ఏర్పాటు చేసిన మొత్తం 311 ప్రాజెక్టులను న్యాయనిర్ణేతలు కమిటీల వారీగా పరిశీలించారు. ఇతర పాఠశాలల విద్యార్థులు ఈ ప్రదర్శనను సందర్శించారు. విద్యార్థుల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకున్నట్లు డీఈవో దేవరాజులు తెలిపారు.

ఎన్నికలు సమీపిస్తున్నా బీజేపీ, టీడీపీ, జనసేనలో అభ్యర్థుల ప్రకటన మరింత ఆలస్యమవుతోంది. అధినాయకులు అమరావతిలో తిష్టవేసి అభ్యర్థులు ఎవరైతే బాగుంటుందోనని లెక్కలు వేసుకుంటున్నారు. అభ్యర్థుల ప్రకటనపై తుది కసరత్తు జరుగుతోందని తెలుసుకున్న తిరుపతి, శ్రీకాళహస్తి, సత్యవేడు, వెంకటగిరి, నగరి ఆశావాహులు అమరావతికి పరుగులు పెడుతున్నారు. నోటా ఓట్లతో పోటీపడే నాయకులు సైతం 'నాదే టికెట్.. నా పేరు ఖరారు చేశారు'అంటూ ప్రచారం చేసుకుంటున్నారు. అదిచాలదన్నట్టు బాణసంచా పేల్చుతూ సంబరాల్లో మునిగిపోతున్నారు. మరోవైపు ఇంకో వర్గం నాయకుల అనుచరులు 'లేదు లేదు.. మా నాయకుడి పేరు ఖరారైందంట' అంటూ పోటీపడి టపాకాయలు పేల్చుతున్నారు. దీంతో ఎవరికి టికెట్ వస్తుందో.. ఎవరికి రాదో తెలియక ఆయా పార్టీల శ్రేణులు గందరగోళంలో మునిగిపోతున్నాయి.



అల.. అమరావతిలో!

- టీడీపీ, జనసేన ఆశావాహులు అమరావతిలో తిష్ట
- తిరుపతి టీడీపీ నేతలకు తీవ్ర అవమానం
- అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వని చంద్రబాబు
- తిరుపతి, నగరి టికెట్ కోసం బీజేపీ పట్టు
- శ్రీకాళహస్తిలో నేనే అభ్యర్థినంటూ పలువురు ప్రచారం

సాక్షి, తిరుపతి: రాష్ట్రంలో బీజేపీ, టీడీపీ, జనసేన ఉమ్మడిగా ఎన్నికలకు వెళ్లేందుకు అనైతిక పొత్తు పెట్టుకున్న విషయం తెలిసిందే. పొత్తు పెట్టుకున్నాక ఆశావహుల అభ్యర్థుల జాతకాలు మారే ప్రమాదంలో పడ్డాయి. తిరుపతి టికెట్టు జనసేనకు కేటాయించినట్లు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ప్రకటించిన విషయం తెలిసిందే. రెండు రోజుల తర్వాత బీజేపీతో పొత్తు పెట్టుకున్నాక.. కమలనాథులు తిరుపతి అసెంబ్లీ కావాలని పట్టుబడుతున్నారు. నోటా ఓట్లతో పోటీపడే నాయకుడు ఒకరు టికెట్ తనదేనంటూ ప్రచారం చేసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న చిల్లర వేషాల నాయకుడు ఒకరు.. 'అదెలా కుదురుతుంది.. టికెట్ మాదే' నంటూ సోషల్ మీడియా వేదికగా ప్రకటన చేయడం ఇప్పుడు చర్చనీయాంశమైంది.

కండవాలు మార్చుకునేందుకు సిద్ధం

తిరుపతి జనసేనకే అని తేలిపోవడంతో.. మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, ఊకా విజయకుమార్, జేబీ శ్రీనివాసులు మరో ఇద్దరు నాయకులు కండువా మార్చుకునేందుకు సిద్ధమయ్యారు. అందులో భాగంగా వీరు అమరావతి చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. తిరుపతి టికెట్ టీడీపీకే కేటాయించాలంటూ తీర్మానం చేసి పంపిన మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ అమరావతిలో చంద్రబాబుని కలిసేందుకు ప్రయత్నించినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న చంద్రబాబు కనీసం అపాయింట్‌మెంట్ ఇవ్వడానికి కూడా ఇష్టపడలేదని విశ్వసనీయ సమాచారం. దీంతో టీడీపీలో ఉండి ప్రయోజనం లేదని జనసేనలో చేరేందుకు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. అందులో భాగంగా రెండు రోజులుగా అమరావతిలో తిష్టవేసినట్లు ఆమె వర్గీయులు చర్చించుకుంటున్నారు. మరోవైపు టీటీడీ బోర్డు మాజీ చైర్మన్ డీకే ఆదికేశవులు మనుమరాలు, మరొకరు జనసేన తరుపున టికెట్ తమకే ఇవ్వాలంటూ ఒత్తిడి చేస్తున్నారు. నగరి నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేయాలని భావించి కాషాయం కండువా కప్పుకున్న అశోక్ రాజు పరిస్థితి ఇప్పుడు అగమ్యగోచరంగా మారింది. నగరి టీడీపీ అభ్యర్థిగా ఇదివరకే గాలి భానుప్రకాష్ పేరు ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ తరువాత బీజేపీతో పొత్తు కుదరడంతో అశోక్‌రాజు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. టికెట్ ఇస్తే పార్టీలో ఉంటాను.. లేదంటే పార్టీ నుంచి వైదొలుగుతానని బీజేపీ పెద్దలకు తేల్చిచెప్పినట్లు ప్రచారం జరుగుతోంది.

శ్రీకాళహస్తిలో మూడు ముక్కలాటే..

మూడు పార్టీల మధ్య పొత్తు కుదరడంతో బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన ఆశావాహులు శ్రీకాళహస్తి టికెట్ తనకే కావాలంటూ ఓ వైపు బొజ్జల సుధీర్‌రెడ్డి, మరో వైపు కోలా ఆనంద్, ఇంకో వైపు వినూత ఆయా పార్టీ అధినాయకుల వద్ద డిమాండ్ చేస్తున్నారు. అభ్యర్థి తానేనని ఎవరికి వారు ప్రకటించుకోవడంతో శ్రీకాళహస్తిలో ఆ పార్టీ శ్రేణులు బాణసంచాలు పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ ముగ్గురూ కొట్లాడుకుంటుంటే.. మరో వైపు మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు తమ సామాజికవర్గం వారిని వెంటబెట్టుకుని శ్రీకాళహస్తి టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నారు. మూడు పార్టీలకు చెందిన ఆశావాహులు ఎవరికి వారు తానే అభ్యర్థి అని అనుచరుల వద్ద చెబుతుండడంతో, వారు కూడా తమ నాయకుడికే టికెట్ ఖరారైందని అత్యుత్సాహంతో ప్రచారం చేసుకుంటున్నారు. మూడు రోజులుగా ఎవరికి వారు టికెట్ తనకేనని ప్రకటించుకుంటుండడంతో ఆయా పార్టీ శ్రేణులు గందరగోళంలో పడిపోయాయి. ఎవరు నిలిచినా వైఎస్సార్‌సీపీ బలం ముందు ఓడి పోవడం ఖాయమని జనం చర్చించుకోవడం గమనార్హం.

మహిళలు స్వయం ఉపాధితో రాణించాలి


మాట్లాడుతున్న కలెక్టర్ షణ్మోహన్

చిత్తూరు కలెక్టరేట్ : మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా రాణించాలని కలెక్టర్ షణ్మోహన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు ఒకరికి డబ్బు ఇచ్చేవారుగా ఉండాలని, ఒకరి దగ్గర డబ్బు తీసుకునే స్థాయిలో ఉండకూడదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకుని తమ కాళ్లపై నిలబడినప్పుడే గౌరవం పెరుగుతుందని చెప్పారు. 20 నుంచి 25 సంవత్సరాల వయస్సు ఉన్న మహిళలకు ఏదైనా భవిష్యత్తులో సాధించాలన్న పట్టుదల ఉంటుందన్నారు. ఆ సమయంలో వారికి వివాహాలు చేయడం వల్ల వారు అనుకున్నది సాధించలేరని చెప్పారు. తల్లిదండ్రులు అలాంటి ఆలోచనా ధోరణిని మార్చుకోవాలని తెలిపారు.

లాభాల బాటలో మహిళా సంఘాలు

డీఆర్‌డీఏ పీడీ తులసి మాట్లాడుతూ జిల్లాలో మహిళా సంఘాలు లాభాల బాటలో ఉన్నాయన్నారు. దేశంలోనే చిత్తూరు జిల్లా మొదటి స్థానంలో ఉందన్నారు. బీఎంసీయూల ద్వారా రోజుకు 2.75 లక్షల లీటర్ల పాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. స్వయం సహాయక సంఘాల ఏర్పాటుతో మహిళలు ఆర్థికంగా, సామాజికంగా చైతన్యం పొందారని చెప్పారు. అనంతరం డీఆర్‌డీఏలో పనిచేస్తున్న మహిళా అధికారులు, సిబ్బందికి బహుమతులు అందజేశారు. మహిళా సంఘాల సభ్యులు ప్రతిజ్ఞ చేశారు. ఎల్‌డీఎం హరీష్, ఎస్‌బీఐ ఆర్‌ఎం కిషోర్‌కుమార్‌రెడ్డి, సబ్‌రిజిస్ట్రార్ ఉషారాణి, దిశ పోలీస్ ఎస్ఐ నాగసౌజన్య, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

జగనన్నతోనే దళితుల ఆత్మ గౌరవం

- అంబేడ్కర్ విగ్రహావిష్కరణలో ఎంపీ రెడ్డెప్ప, ఎమ్మెల్సీ భరత్,జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు


అంబేడ్కర్ విగ్రహావిష్కరణలో ఎంపీ రెడ్డెప్ప, ఎమ్మెల్సీ భరత్, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు

రామకుప్పం: దళితుల ఆత్మగౌరం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమైందని జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, ఎంపీ రెడ్డెప్ప, ఎమ్మెల్సీ భరత్ అన్నారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషను సర్కిల్ నూతనంగా ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని మంగళవారం రెస్కో చైర్మన్ సెంథిల్ కుమార్‌తో కలసి వారు ప్రారంభించారు. తొలుత వైఎస్సార్ సర్కిల్ నుంచి పోలీస్‌స్టేషన్ సర్కిల్ వరకు దళిత సంఘాల నేతలు భారీ ర్యాలీ నిర్వహించారు. జై భీమ్ నినాదాలు మిన్నంటాయి. అనంతరం జరిగిన బహిరంగ సభలో వారు మాట్లాడుతూ పేదల ఆశాజ్యోతి, అట్టడగు వర్గాల ఆశాకిరణం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాల సాధనకు దళితులు కృషి చేయాలన్నారు. వైఎస్ జగన్‌మోహహన్ రెడ్డి బహుజనుల పక్షపాతి అన్నారు. విజయవాడలో అతి పెద్ద అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. రాజకీయ, సామాజిక రంగాల్లో దళితులకు పూర్తి స్థాయిలో ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. రామకుప్పంలో నాలుగు సంవత్సరాలుగా అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు ఎన్ని అవరోధాలు సృష్టించినా వాటిని అధిగమించి ఏర్పాటు చేసిన ఘనత వైఎస్సార్ సీపీకే దక్కుతుందన్నారు. దళితుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టే విధంగా విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి దళితులు మద్దతు ఇవ్వాలని కోరారు.


సభకు హాజరైన జనం

పాట పాడిన ఎంపీ రెడ్డెప్ప

బహిరంగ సభలో ఎంపీ రెడ్డెప్ప పాడిన పాట ఆకట్టుకుంది. ఓ దళిత సోదరా....అని ఆయన పాడిన పాటకు అక్కడున్న వారందరూ హర్షధ్వానాలతో జేకొట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరోమారు సీఎంగా చేసుకునేందుకు దళిత సోదరులందరూ మద్దతు ఇవ్వాలని కోరారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ విజలాపురం బాబురెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు నితిన్ రెడ్డి, శరవణ, ఎంపీపీలు సుబ్రమణ్యం, అశ్విని, సర్పంచ్ మురళీకృష్ణ, కుప్పం మున్సిపల్ చైర్మన్ సుధీర్, వైస్ చైర్మెన్ మునిస్వామి, ఏఎంసీ మాజీ చైర్మన్ లలిత, దళిత సంఘాల నేతలు మురుగేష్, వెంకటేశు, సతీష్, సిద్దప్ప, హేమాచలపతి, రాజ్‌గోపాల్, నారాయణస్వామి, రఘు, మోహన్ నాయక్, భాస్కర్ నాయక్, రవినాయక్, చందు, సుగుణప్ప, గోవిందప్ప, జయప్ప, థామస్, నళిని పాల్గొన్నారు.

థ్యాంక్యూ సీఎం సార్


సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న పవర్‌లూమ్ కార్మికులు

పలమనేరు: పారిశ్రామిక వాడల్లో పవర్‌లూమ్స్ నిర్వహించే వారికి ప్రభుత్వం ఓ యూనిట్‌కు 94 పైసలు తగ్గించడంపై స్థానిక ఎస్టేట్ పవర్‌లూమ్ నిర్వాహకుడు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి మురళీకృష్ణ ఆధ్వర్యంలో సీఎం జగనన్నకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కార్మికులు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో 20, 23 వార్డుల కౌన్సిలర్లు మురళీ, రమేష్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

16న పుత్తూరులో మెగా జాబ్‌మేళా

పుత్తూరు: పట్టణంలోని ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 16న మెగా జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.శ్రీనివాసులురెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాల జవహర్ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో ఏపీ కమిషనరేట్ ఆఫ్ కాలేజీయేట్ ఎడ్యుకేషన్, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సంయుక్తంగా జాబ్‌మేళాను నిర్వహించనున్నాయని పేర్కొన్నారు. నగరి నోడల్ డిగ్రీ కళాశాల పరిధిలోని నగరి, శ్రీకాళహస్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, సత్యవేడు కళాశాలలో తృతీయ ఏడాది చదువుతున్న విద్యార్థులు, పూర్వ విద్యార్థులు దరఖాస్తుకు అర్హులని తెలిపారు. విద్యార్థులు 4 బయోడేటా కాపీలు, 4 పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు, సర్టిఫికెట్లతో ఆరోజు ఉదయం 9 గంటలకు కళాశాలకు హాజరుకావాలని సూచించారు. 20 కంపెనీల ప్రతినిధులు పాల్గొనే ఈ మెగా జబ్‌మేళాలో సుమారు 1900 ఉద్యోగాలకు అవకాశం ఉందని వెల్లడించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

- గీతాంజలి మృతిపై వెల్లువెత్తిన నిరసన
- నిందితులను శిక్షించాలని డిమాండ్

టీడీపీ సైకోల పైశాచికానికే గీతాంజలి మృతి


గీతాంజలి చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ


చిత్తూరులో నివాళి అర్పిస్తున్న విజయానందరెడ్డి, అముద



శ్రీకాళహస్తిలో కొవ్వొత్తుల నిరసన

గంగవరం: టీడీపీ సోషల్ మీడియా సైకోల కారణంగా ఒక నిండు ప్రాణం బలైపోయిందని పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ ఆవేదన వ్యక్తం చేశారు. తెనాలిలో గీతాంజలి అనే మహిళపై ఐ–టీడీపీ సోషల్ మీడియా భారీగా ట్రోల్స్ చేయడంతో మనస్తాపానికి గురైన ఆమె రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న సంగతి విదితమే. ఆమె మృతి పట్ల ఎమ్మెల్యే వెంకటేగౌడ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గంగవరంలో మంగళవారం జరిగిన చేయూత చెక్కు పంపిణీ కార్యక్రమంలో గీతాంజలి చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఆమె ఆత్మ శాంతించాలంటూ మహిళలతో కలిసి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఆయన మాట్లాడుతూ టీడీపీ సైకో నాయకులు క్రూరంగా తయారయ్యారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. తనకు జగనన్న ఇల్లు ఇచ్చారు.. ఇంటి పట్టా ఇచ్చి ఆదుకున్నారు.. అంటూ గీతాంజలి సంతోషం వ్యక్తపరిచారని, పేదల కోసం ఇంత చేస్తున్న ముఖ్యమంత్రి జగనన్నకు తామందరం అండగా ఉంటాం, మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుంటామని ఆమెకు జగనన్నపై ఉన్న అభిమానాన్ని మీడియా ద్వారా చాటుకున్నారన్నారు. దీన్ని జీర్ణించుకోలేని టీడీపీ నాయకులు తమ సోషల్ మీడియా వేదికగా ఆమెపై దిగజారుడు తనంగా ట్రోల్స్ చేయడంతో మనస్తాపం చెందిన ఆమె ఆత్మహత్య చేసుకుందని తెలిపారు. ఆమె ఆత్మహత్య చేసుకుంటే బాధపడడం పోయి తమతో పెట్టుకుంటే అందరికీ ఇదే గతి పట్టిస్తాం అంటూ నారా లోకేష్ ట్విట్టర్‌లో పోస్ట్ చేయడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. ఈ ఘాతుకానికి చంద్రబాబు బాధ్యత వహించాలన్నారు. ఈ విధంగా పోస్టులు పెడితే ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు.

టీడీపీ, జనసేన ఏ సమాధానం చెబుతాయి

చిత్తూరు కార్పొరేషన్: టీడీపీ, జనసేన ట్రోల్స్ బారినపడి ప్రాణాలు కోల్పోయిన గీతాంజలికి వైఎస్సార్‌సీపీ నాయకులు నివాళులర్పించారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో చిత్తూరు నియోజకవర్గ సమన్వయకర్త విజయానందరెడ్డి, మేయర్ అముద మాట్లాడారు. సొంతింటి నిర్మాణం కోసం ప్రభుత్వం స్థలం ఇస్తే వాటిని ఆనందంగా చెప్పుకోవడమే ఆమె చేసిన తప్పుగా టీడీపీ సైకోలు చిత్రీకరించాయన్నారు. ఒక మహిళ అని చూడకుండ అసభ్యంగా తిడుతూ కామెంట్లు పెట్టడంతో మనోవేదనకు గురై ఆత్మహత్య చేసుకుందని తెలిపారు. ఆమె కుటుంబానికి టీడీపీ, జనసేన నాయకులు ఏమని సమాధానం చెబుతారన్నారు. డిప్యూటీ మేయర్ రాజేష్‌కుమార్‌రెడ్డి, కార్పొరేటర్ హరిణిరెడ్డి, ఎంపీటీసీ ప్రతిమారెడ్డి పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో నిరసన

శ్రీకాళహస్తి: తెలుగుదేశం, జనసేన సోషల్ మీడియా కార్యకర్తల వేధింపులతోనే మనోవేదనకు గురై గీతాంజలి ఆత్మహత్య చేసుకుందని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి సతీమణి శ్రీవాణిరెడ్డి తీవ్రంగా స్పందించారు. గీతాంజలి మృతికి నిరసనగా పట్టణంలోని వైఎస్సార్ సర్కిల్ వద్ద కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం, జనసేన సోషల్ మీడియా బరితెగించి ఒక మహిళ అని చూడకుండా అసభ్యంగా ట్రోల్ చేయడంతోనే ఆమె మనస్తాపానికి గురైందన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయ పాలక మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, నాయకులు వయ్యాల కృష్ణారెడ్డి, సిరాజ్‌బాషా, నాని, కంఠా ఉదయ్‌కుమార్, టైలర్ శ్రీను, కొల్లూరు హరినాయుడు, ఫజల్, అంకయ్య, మున్నా, యుగంధర్‌రెడ్డి, పసల కష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

టీటీడీకి వాహనం కానుక

పలమనేరు: పట్టణానికి చెందిన శ్రీవారి సేవకులు జైసింగ్, మంచాల శ్రీకాంత్ స్థానిక గోశాల నుంచి తిరుమల శ్రీవారికి పాలను తరలించేందుకు ఓ బొలేరో వాహనాన్ని టీటీడీకి మంగళవారం అందించారు. ఆమేరకు ఈ వాహనాన్ని తిరుమలలో ఈవో ధర్మారెడ్డి సమక్షంలో అందజేసినట్టు శ్రీవారి సేవకుడు కాబ్బల్లి రవీంద్రారెడ్డి తెలిపారు. ఆవాహనానికి పూజ చేసి ఆలయానికి అందజేశామన్నారు.

చిత్తూరు మార్కెట్ గేటు మరోమారు ఉచితం

చిత్తూరు అర్బన్: చిత్తూరు ప్రధాన కూరగాయల మార్కెట్ గేటును మరోమారు ప్రజల కోసం ఉచితం చేస్తున్నట్లు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చిత్తూరు ఇన్‌చార్జ్ ఎంసీ విజయానందరెడ్డి ప్రకటించారు. ఇటీవల నిర్వహించిన టెండర్లలో తమ కంపెనీ ద్వారా దాదాపు రూ.78 లక్షలు చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్‌కు చెల్లించేందుకు అంగీకరించి టెండర్లను సొంతం చేసుకున్నామన్నారు. ఏప్రిల్ 1వ తేదీ నుంచి చిత్తూరు కార్పొరేషన్ పరిధిలో వ్యాపారాలు చేసుకునే వీధి విక్రయదారులు, కూరగాయలు అమ్మే రైతులు, ప్రైవేటు బస్సులను పార్కింగ్ చేసే యజమానులు, జంతువధ శాలలో చెల్లించే రుసుములు ఎవ్వరూ కూడా చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపారు. గత నాలుగేళ్లుగా ఈ మొత్తాన్ని తానే భరించి, ప్రజల కోసం గేటు రుసుం విజయానందరెడ్డి ఉచితం చేస్తున్నారు. ఐదేళ్ల కాలంలో మార్కెట్ గేటు టెండర్లకు రైతులు, వ్యాపారుల కోసం దాదాపు రూ.3.67 కోట్ల వరకు చెల్లించి విజయానందరెడ్డి పెద్ద మనసు చాటుకున్నారు.

శిక్షణకు గైర్హాజరైతే చర్యలు తప్పవు

- నేటి నుంచి పీఓలకు శిక్షణ

చిత్తూరు కలెక్టరేట్ : ఎన్నికల విధులకు నియమించిన పీఓలు శిక్షణ కార్యక్రమాలకు గైర్హాజరైతే చర్యలు తప్పవని కలెక్టర్ షణ్మోహన్ హెచ్చరించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పీఓ(ప్రిసైడింగ్ ఆఫీసర్)లకు ఈనెల 13 నుంచి 16వరకు జెడ్పీ సమావేశ మందిరం, పీవీకేఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని ఆడిటోరియంలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. రోజూ ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 6 గంటల వరకు శిక్షణ ఉంటుందన్నారు.

- జిల్లాలో పండుగలా వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం
- మళ్లీ జగనన్నను సీఎంగా చేసుకోవాలన్న ప్రజాప్రతినిధులు

జనం కోసం..ప్రగతి కోసం


పుత్తూరులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మంత్రి రోజా


రామకుప్పంలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్సీ భరత్, ఎంపీ రెడ్డెప్ప


తవణంపల్లె గురుకువారిపల్లెలో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, ఎంపీ రెడ్డెప్ప


గంగవరంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే వెంకటేగౌడ

చిత్తూరు కార్పొరేషన్: యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ(వైఎస్సార్‌సీపీ) ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జిల్లా వ్యాప్తంగా మంగళవారం పండుగ వాతావరణంలో జరుపుకున్నారు. ఏడు నియోజకవర్గాల్లో సంబరాలు మిన్నంటాయి. ప్రజల కష్టాలను తీర్చడానికి పుట్టిన పార్టీ అని ప్రజాప్రతినిధులు కొనియాడారు. పుత్తూరులో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్ విగ్రహానికి పూలదండ వేసి మంత్రి ఆర్కేరోజా నివాళులర్పించారు. పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. కేక్ కట్‌చేసి నాయకులు, కార్యకర్తలకు పంచారు. ఆమె మాట్లాడుతూ మళ్లీ జగనన్న సీఎం అయితేనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. వీవర్స్ అసోసియేషన్ రాయలసీమ అధ్యక్షుడు ఆర్కే సెల్వమణి, మున్సిపల్ చైర్మన్ హరి పాల్గొన్నారు.


చిత్తూరులో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త విజయానందరెడ్డి, నాయకులు

కుప్పం: రామకుప్పం వైఎస్సార్ సర్కిల్ వద్ద జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ భరత్, ఎంపీ రెడ్డెప్ప పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఏటా ప్రజాదరణ రెట్టింపుగా పెరుగుతోందన్నారు. చంద్రబాబు కూటమిగా వచ్చి ఎన్ని కుట్రలు చేసినా ఫ్యాన్ ప్రభంజనం సృష్టించడం తథ్యమన్నారు.

పలమనేరు : గంగవరంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంకటేగౌడ పాల్గొన్నారు. మహానేత వైఎస్సార్‌కు నివాళి అర్పించారు. వెంకటేగౌడ మాట్లాడుతూ జగనన్నను ఓడించడం కోసం రాజకీయాల్లో 40 ఇయర్స్ అని చెప్పుకునే చంద్రబాబు పాట్లు పడుతున్నరన్నారు. పార్టీ మండల కన్వీనర్ మోహన్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రహ్లాద పలువురు నాయకులు పాల్గొన్నారు.

చిత్తూరు : నగరంలోని పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ సీపీ సమన్వయకర్త విజయానందరెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించి, కేక్‌కట్ చేసి మాట్లాడారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాకే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమైందన్నారు. మేయర్ అముద, డిప్యూటీ మేయర్లు చంద్రశేఖర్, రాజేష్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పూతలపట్టు:నియోజకవర్గంలోని ఐదు మండల కేంద్రాల్లో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నాయకులు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమాల్లో పార్టీ పూతలపట్టు నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ సునీల్‌కుమార్ పాల్గొన్నారు. ప్రజాసంక్షేమం కోసం జగనన్న చేస్తున్న పాలన దేశానికి ఆదర్శమన్నారు.

పుంగనూరు: పట్టణంలో రాష్ట్ర జానపద కళల సంస్థ చైర్మన్ కొండవీటి నాగభూషణం, మున్సిపల్ చైర్మన్ అలీంబాషా ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ పెద్దిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్ని మండలాల్లో పార్టీ ప్రతినిధులు కేక్‌కట్ చేసి జెండాను ఆవిష్కరించారు.

జీడీనెల్లూరు: నియోజకవర్గంలోని ఎస్ఆర్‌పురం, పాలసముద్రం,పెనుమూరు పార్టీ మండల కార్యాలయ ఆవరణల్లో వైఎస్సార్ విగ్రహానికి నివాళులు అర్పించారు. కేక్‌కట్ చేసి పంచిపెట్టారు. ఏఎంసీ చైర్మన్ కమలాకర్ రెడ్డి, హౌసింగ్ బోర్డు డైరెక్టర్ ద్రాక్షాయణి, పార్టీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు యశోదారెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు అన్బులగన్, రమణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతే లక్ష్యం

- డిప్యూటీ సీఎం నారాయణస్వామి
- వైఎస్సార్ చేయూత చెక్కుల పంపిణీ


మహిళలకు మెగా చెక్కును అందిస్తున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి

పెనుమూరు(కార్వేటినగరం): మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని, అందుకు అనుగుణంగానే మహిళల పేరిటే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పథకాలకు రూపకల్పన చేశారని ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో వైఎస్సార్ చేయూత నాలుగో విడత కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మహిళలకు మెగా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చంద్రబాబు మహిళల రుణాలు మాఫీ చేస్తానని, నిరుపేదలకు ఇళ్లు నిర్మిస్తామని, నిరుద్యోగ భృతి ఇస్తానని ఇలా 6వందలకు పైగా మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారన్నారు. ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో కొత్త డ్రామా మొదలు పెట్టారని ఎద్దేవ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. చంద్రబాబు హయాంలో ఏ పథకం పొందాలన్నా టీడీపీ నాయకులు, జన్మభూమి కమిటీల చుట్టూ ప్రదక్షిణలు తప్పేవి కావని విమర్శించారు. ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంటున్న జగనన్నకు అక్కచెల్లెమ్మలంతా అండగా ఉండి రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి ఓటు వేసి మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

వైఎస్సార్ చేయూత నాలుగో విడత కింద మండలంలో 1,943 మంది లబ్ధిదారులకు రూ.3 కోట్ల 64 లక్షల మెగా చెక్కును ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలసి మహిళలకు డిప్యూటీ సీఎం నారాయణస్వామి అందజేశారు. అనంతరం సీఎం జగనన్న చిత్రపటానికి మహిళలు క్షీరాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. జెడ్పీటీసీ సభ్యుడు దొరస్వామి యాదవ్, వైస్ ఎంపీపీ కోదండన్ మాట్లాడుతూ గంగాధరనెల్లూరు నియోజకవర్గంలో పెనుమూరు మండలంపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేసిన ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామికి ప్రతి ఒక్కరూ రుణపడి ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ విజయకుమార్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ బండి కమలాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు దొరస్వామియాదవ్, వైస్ ఎంపీపీలు కోదండన్, జ్యోతి, పార్టీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు యశోదారెడ్డి, ద్రాక్షాయణి, జిల్లా కార్యవర్గ సభ్యుడు దూదిమోహన్, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

హెల్త్ అసిస్టెంట్ మృతిపై తప్పుడు రాతలు

పచ్చ పత్రికల తప్పుడు రాతలకు హద్దు, అదుపు లేకుండా పోతుంది. సమాచారం తెలుసుకోకుండా ప్రభుత్వంపై బురద చెల్లడమే ధ్యేయంగా పెట్టుకున్నాయి. ఈనెల 4వ తేదీ ఈనాడు పత్రికలో 'వైకాపా ప్రభుత్వ విధానానికి ఆగిన గుండె' శీర్షికతో ప్రచురితమైన వార్తపై పూతలపట్టు మండల ప్రజలు ముక్కున వేలేసుకున్నారు. అసత్య వార్తలకైనా హద్దూపొద్దు ఉండాలని చీదరించుకున్నారు. గుండెపోటుతో హెల్త్ అసిస్టెంట్ చనిపోతే ఎలాంటి విచారణ చేయకుండా ప్రభుత్వంపై విషం కక్కడం ఏమిటని చర్చలు జరిగాయి. ఇంతకి విషయం ఏంటంటే..

- అధికంగా సేవించడం, గతంలో పలుమార్లు చికిత్స
- గుండెపోటుతోనే మృతి చెందినట్లు డాక్టర్లు, సహ ఉద్యోగులు స్పష్టం

ఫ్యాక్ట్ చెక్

పూతలపట్టు: పాకాల మండలం దామలచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒప్పంద పద్ధతిలో హెల్త్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న సుబ్రమణ్యం(50), ఫ్యామిలి డాక్టర్ కార్యక్రమంలో భాగంగా పూతలపట్టు ఆరోగ్య కేంద్రానికి బదిలీ అయ్యారు. ఈనెల 2వ తేదీ శనివారం విధులు ముగించుకుని సాయంత్రం తిరుపతిలోని ఇంటికెళ్లారు. ఈ సమయంలోనే ఆయనకు రెండు నెలల జీతం బ్యాంకు ఖాతాలలో జమ అయ్యింది. దీంతో ఆయన సరుకులను కొనుగోలు చేసుకొని, మద్యం సేవించి ఇంటికి వచ్చారు. సుబ్రమణ్యం ఎక్కువ మద్యం సేవిస్తుండంతో గతంలోనే ఆయనకు ఆరోగ్య పరిస్థితి బాగాలేదు. పలుమార్లు ఆస్పత్రికి వెళ్లి చికిత్స తీసుకున్నట్లు భార్య నీలావతి తెలిపారు. గతంలో ఎక్కువ మద్యం సేవించడం వల్ల కాలేయం సమస్య ఉన్నట్లు పేర్కొన్నారు. శనివారం రాత్రి మద్యం సేవించి ఇంటికి వెళ్లి భార్యతో గొడవ పడి గదిలో నిద్రించాడు. సుమారు రాత్రి 11 గంటల సమయంలో సుబ్రమణ్యంకు మూర్ఛ(ఫిట్స్) రావడంతో కుటుంబసభ్యులు తిరుపతిలోని ఒక ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. డాక్టర్లు పరీక్షించి గుండెపోటుగా నిర్ధారించారు. అనంతరం ఆయన మృతిచెందారు. ఇది తెలియని పచ్చ పత్రికలు ప్రభుత్వం ఒప్పంద ఉద్యోగులను రెగ్యులర్ చేయలేదని, సుబ్రమణ్యం మనోవేదనకు గురికావడంతోనే గుండెపోటు వచ్చిందని తప్పుడు రాతలు రాశాయి. సుబ్రమణ్యంతో పనిచేసే సహ ఉద్యోగులు, కుటుంబ సభ్యులు మద్యం అధికంగా సేవించడం వల్లే గుండెపోటు వచ్చిందని స్పష్టం చేయడం గమనార్హం. అనారోగ్యాన్ని దాచిపెట్టి, ఒప్పందం ఉద్యోగం రెగ్యులర్ చేయలేదనే గుండెపోటు వచ్చిందని అవాస్తవాలు తెలపడంపై సహ ఉద్యోగులు ఇదేంటని అవాక్కయ్యారు.

మానవత్వం చాటుకున్న మంత్రి


వినికిడి యంత్రం అందుకుని మంత్రి ఆర్కేరోజాను ఆశీర్వదిస్తున్న వృద్ధుడు

నగరి : ప్రజల మధ్య తిరిగితే సరిపోదు.. వారి సమస్యను మనసుపెట్టి వినాలి.. వాటిని పరిష్కరించాలి అప్పుడే వారు ప్రజల్లో ఉంటారు అంటూ ముఖ్యమంత్రి జగనన్న చెప్పిన మాటలకు అక్షర సత్యంగా నిలుస్తున్నారు మంత్రి ఆర్కేరోజా. మానవత్వంతో సమస్యలను పరిష్కరిస్తూ సహకారం అందిస్తున్నారు. ఇటీవల విజయపురం మండలంలోని మల్లారెడ్డి కండ్రిగ గ్రామంలో సచివాలయ ప్రారంభోత్సవానికి వెళ్లిన సమయంలో గోవిందాచ్చారి అనే వృద్ధుడు తనకు చెవులు వినబడడం లేదని, పేదరికంతో వినికిడి యంత్రం కొనే ఆర్థిక స్తోమత లేదని, సాయం చేయాలని మంత్రికి విన్నవించుకున్నాడు. ఎవరో వృద్ధుడు ఇచ్చిన అర్జీనే కదా అంటూ మంత్రి దాన్ని నిర్లక్ష్యం చేయలేదు. వృద్ధాప్యంలో ఆయనకు వినికిడి యంత్రం ఎంత అవసరమో మనసుపెట్టి ఆలోచించారు. జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారితో స్వయంగా మాట్లాడి వినికిడి యంత్రం తెప్పించి మానవత్వాన్ని చాటుకున్నారు. మంగళవారం తన నివాసం వద్దకు విచ్చేసిన వృద్ధుడికి వినికిడి యంత్రాన్ని అమర్చి చెవులు వినబడుతున్నాయా.. లేదా అని ప్రత్యక్షంగా పరిశీలించారు. తనకు చెవులు బాగా వినబడుతున్నాయి, చాలా సంతోషంగా ఉందని..మీరు చల్లంగా ఉండాలని మంత్రిని తాత ఆశీర్వదించారు.

సమస్యలుంటే సంప్రదించండి

చిత్తూరు కార్పొరేషన్: జెడ్పీ పరిధిలో సమస్యలుంటే నేరుగా సంప్రదించాలని జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం పలు అంశాలపై ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈనాడు దినపత్రికలో ఇంక్రిమెంట్ వ్యవహారంపై వచ్చిన వార్తను ఆయన ఖండించారు. కారుణ్య నియమాకం కింద ఉద్యోగం పొంది సంబంధిత ధ్రువపత్రాలు ఇవ్వకుండా ఇంక్రిమెంట్లు పొందడంతో ఆడిట్ అధికారులు ఆక్షేపణ తెలిపారని పేర్కొన్నారు. ఈఅంశంపై కోర్టులో కేసులు నడుస్తున్నాయని పేర్కొన్నారు. పలు సున్నిత అంశాలను కొత్త సీఈఓకు చెప్పకుండా ఇంక్రిమెంట్ పెండింగ్‌లో ఉందని కొందరు ఉద్యోగులు చెప్పడం సరికాదని స్పష్టం చేశారు. గత సీఈఓ పై బురదచల్లడానికి కొందరు పని చేస్తున్నరని, వీటిపై నిఘా పెట్టామని, కారకులపై శాఖపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వంపై బురదచల్లేందుకు యూనియన్ మాజీ నాయకులు, ఒక కాంట్రాక్టర్, ఓ విశ్రాంత ఉద్యోగి పనిగట్టుకొని బురదచల్లుతున్నరని తెలిపారు. తాము పారదర్శకంగా పాలన అందిస్తున్నమని వివరించారు.

పెద్దగుట్టకు నిప్పు

చౌడేపల్లె: ఎరికలపల్లె సమీపంలోని పెద్ద గుట్టకు మంగళవారం గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో గ్రామానికి తాగునీటిని సరఫరాచేసే బోరుకు అమర్చిన సుమారు 300 మీటర్ల కేబుల్ వైరు కాలి బూడిదైంది. మంటలు చుట్టుముట్టి సమీప పంట పొలాలకు సైతం వ్యాపించాయి. కేబుల్ వైర్లు కాలుతున్నాయని గుర్తించి మంటలను స్థానికులు అదుపు చేశారు. అప్పటికే కేబుల్ వైర్లలు కాలిపోయాయి.

వాహనంసహా ఎర్రచందనం స్వాధీనం


నిందితుల అరెస్టు చూపు తున్న పోలీసులు

పులిచెర్ల(కల్లూరు): ఎర్రచందనం సహా వాహనాన్ని స్వాధీనం చేసుకుని ఇద్దరిని అరెస్టు చేసినట్లు కల్లూరు ఎస్సై రవిప్రకాష్ రెడ్డి తెలిపారు. వివరాలు..మంగళంపేట-కల్లూరు మార్గంలో పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తున్నారు. మంగళంపేట వైపు నుంచి వస్తున్న ఒక కారు పోలీసులను చూసి తప్పించుకొనే ప్రయత్నంలో చెట్టును ఢీకొంది. అందులోని నలుగురు తప్పించుకోగా ముగ్గురు పోలీసులకు పట్టుబడ్డారు. అందరూ తమిళనాడు వాసులే. కారులో 46.5 కేజీల ఎర్రచందనం, వాహనంతోసహా రూ.5లక్షల40 వేలు చేస్తుంది. వీటితోపాటు ఐదు గొడ్డళ్లు, ఒక కొడవలి, రంపం, వెయింగ్ మిషన్‌లను స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురిలో ఒకరి కాలికి దెబ్బ తగలగా ఆస్పత్రికి తరలించి, మిగిలిన ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు ఎస్ఐ తెలిపారు.